# SWETCHA GORA EYE BANK


Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**drgsamaram@gmail.com **Ph:** 9704020303, 8374844977

**Website:**www.swetchagoraeyebank.org



| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G Samaram** |


ప్రచురణార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు

**– విజయవాడ 24.8.2023**

స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఈ నెల **25** నుంచి వచ్చే నెల **8**వ తేదీ వరకు నేత్రదాన ప్రచార పక్షోత్సవం నిర్వహిస్తున్నది. ఈ రోజున జరిగిన పాత్రికేయుల సమావేశంలో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం మాట్లాడుతూ భారత ప్రభుత్వం, ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ పక్షోత్సవాలు నిర్వహింపబడుతున్నాయని అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ గత **28**సంవత్సరాలుగా పక్షోత్సవాలని నిర్వహిస్తోందని, స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ద్వారా ఇంతవరకు రెండు కళ్ళ అంధత్వం ఉన్న **892**మంది చూపు పొందారని అన్నారు. భారతదేశంలో నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నవాళ్ళు **10**లక్షల మంది ఉన్నారని, అందులో ఒక లక్ష **20**వేల మంది, చనిపోయిన వారి కళ్ళని దానం చేయగా చూపు పొందగలరని చెప్పారు. ఏటా మన దేశంలో కోటి మంది మరణిస్తున్నా కేవలం **32**వేల మందే తమ మరణాంతరం నేత్రదానం చేస్తున్నారని అన్నారు. మన దేశంలో ఏటా **25**వేల కార్నియా గ్రాఫ్టింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. నేత్రదానం గురించి తగినంత అవగాహన లేకపోవడం వల్ల అమూల్యమైన నేత్రాలు మట్టిపాలు, బుగ్గిపాలు చేస్తున్నారన్నారు. సమాజంలో నేత్రదానం గురించి అవగాహన పెంచడానికే నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు అన్నారు. ఈ పక్షోత్సవాల ప్రారంభ సభ ఈ నెల **25**వ తేదీన నాస్తికకేంద్రంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై వివిధ ప్రాంతాల్లోనూ, సోషల్ మీడియాలోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, హైస్కూల్, కాలేజి విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, పాటల పోటీలు, క్విజ్, స్లోగన్ పోటీలు, అంధ విద్యార్థులకు ఆటల పోటీలను ఈ **15**రోజులూ నిర్వహిస్తున్నామని చెప్పారు. సెప్టెంబరు **8**న జరిగే ముగింపు కార్యక్రమంలో, వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని, ఈ వివరాలను పత్రికాముఖంగా, స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ వెబ్‌సైట్‌లోనూ ప్రతిరోజూ తెలియచేయడం ఉంటుందన్నారు. ఇంకా వివరాలకు **9704020303**కు ఫోన్ చేయవలసిందిగా కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా॥బి.కీర్తి, కార్యదర్శి శ్రీమతి రశ్మి, మెడికల్ డైరెక్టర్ డా॥పి.దీక్ష, డా॥మారు కూడా పాల్గొన్నారు.